# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
8-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:21

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## గులాబీ పార్టీలో కొత్త గుబులు!

### జీవన్ రెడ్డి చేరికను వ్యతిరేకిస్తున్న ఉమ్మడి కరీంనగర్ నేతలు

### అందలం ఎక్కిస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరిక

### బిఆర్ఎస్ ను వీడేందుకు చాలామంది నాయకులు రెడీ?!

గులాబీ పార్టీలో జీవన్ రెడ్డి చేరికను కొంతమంది నేతలు వ్యతిరేకిస్తున్నారా? దశాబ్దాలుగా జీవన్ రెడ్డి పై పోరాడిన చాలామంది నేతలు పునరాలోచనలో పడ్డారా? పార్టీలోకి తెచ్చి సెక్రటరీ జనరల్ హోదా కల్పిస్తే ఊరుకునేది లేదని కెసిఆర్ ను హెచ్చరిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** జీవన్ రెడ్డిని చేర్చుకున్న మరుక్షణం చాలామంది నేతలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. లోకల్ నాయకుల నుంచి వ్యతిరేకత నాలుగు దశాబ్దాల బంధాన్ని తెంచుకున్నారు జీవన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. గులాబీ పార్టీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం రాజకీయంగా

- మిగతా 2వ పేజీలో

## వామపక్షాలకు కవిత గాలం!



కేరళలో కమ్యూనిస్టులకు అండగా..

ప్రత్యేక వీడియో విడుదల చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దు అంటూ కేరళ ప్రజలకు విజ్ఞప్తి

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**

రాజకీయాల్లో వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు కల్వకుంట్ల కవిత. త్వరలో పార్టీని ప్రకటించిన ఆమె జాతీయస్థాయిలో కూడా గుర్తింపు సాధించాలని చూస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆమె అరెస్ట్ అయ్యారు కూడా. అప్పటినుంచి జాతీయస్థాయిలో ఆమె పేరు ప్రముఖంగా వినిపించింది. ఇప్పుడు తన తండ్రితో విభేదించి సొంత రాజకీయ అజెండాతో ముందుకు సాగుతున్నారు. అయితే తన తండ్రి మాదిరిగా ఇతర రాజకీయ పార్టీ నేతలతో పెట్టుకోవడం లేదు.

అదే సమయంలో తన సొంత రాష్ట్రంలో రాజకీయ ప్రత్యర్థులపై పైచేయి సాధించేలా ఆమె వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది.

- మిగతా 2వ పేజీలో

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్

వాషింగ్టన్,ఏప్రిల్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి

3లో

## కేరళ, తెలంగాణ మధ్య ఎన్నికలు కావివి: సీఎం రేవంత్

ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయి

పినరయి విజయన్ ఈ వాస్తవాన్ని గ్రహించాలి

కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

విజయన్ హయాం ముగిసిందని,యూడీఎఫ్ పాలన రాబోతోందని వ్యాఖ్య

విజయన్ రాసిన లేఖకు తిరుగు లేఖ రాసిన రేవంత్‌రెడ్డి

ఆర్థిక సూచీల్లో దేశంలోనే తెలంగాణ ముందంజలోఉందని వెల్లడి


2లో

## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల

నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్

నాగర్ కర్నూల్,ఏప్రిల్7: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.



## మరింత పటిష్టంగా కాలేజీ విద్య

### రీ ఒరియెంటేషన్ చేయాలి

డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి సారించాలి

యూనివర్సిటీల ర్యాంకింగులు పెరగాల్సిందే

ప్రజలకు చేరువగా ప్రభుత్వ పథకాలు

అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు అధ్యయనం చేయాలని, యూనివర్సిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

## జనసేన ఎమ్మెల్యే పై ఈసీకి ఫిర్యాదు!

మనీ లాండరింగ్ కు పాల్పడ్డారని ఫిర్యాదులు

విచారణకు ఆదేశించిన భారత ఎన్నికల సంఘం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** జనసేనకు వివాదాలు వీడటం లేదు. ఇప్పటివరకు ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు వివాదాస్పద అంశాల్లో చిక్కుకుంటున్నారు. లైంగిక పరమైన వేధింపులు కూడా వెంటాడాయి. తాజాగా మరో ఎమ్మెల్యే మనీ లాండరింగ్ కేసులో చిక్కుకున్నారు. భారత ఎన్నికల సంఘం సీరియస్ కావడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం కళ్యాణి పై

2లో



## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన

## ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

పరిగిలో భూములు లాక్కునే యత్నం

సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు

పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్

శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

## అమరావతికి రాజముద్ర!

కదిలించలేని శక్తిగా మార్చేసిన చంద్రబాబు

కేంద్రంతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు భాగస్వామ్యం

భవిష్యత్తులో రాజధాని మార్పు దాదాపు అసాధ్యం

జగన్ సైలెన్స్ పాటిస్తేనే ఉత్తమ మంటున్న విశ్లేషకులు



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో ఇక అమరావతి ఏకైక రాజధాని. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. దీంతో కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సబ్ సెక్షన్ 2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. 2024 జూన్ రెండు నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. దీంతో అమరావతి ఒక శక్తివంతమైన రాజధానిగా అవతరించింది అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

3లో



# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

హైదరాబాద్,ఏప్రిల్7(ఆర్ఎన్ఎ):పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెలే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన



ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు.

పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శించారు.

# జనసేన ఎమ్మెల్యే పై ఈసీకి ఫిర్యాదు!

భారత ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. 2024 ఎన్నికల్లో ఆమె నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా గెలిచారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు ఆమె మనీ లాండరింగ్ కు పాల్పడ్డారు అన్నది ఇప్పుడు ఆరోపణ. దీనిపైనే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దర్యాప్తు చేయనున్నారు.

**విద్యా సంస్థల అధినేత..**

ఉత్తరాంధ్రలో మిరాకిల్ విద్యాసంస్థల అధినేతగా ఉన్న లోకం కళ్యాణి జనసేన లో చేరారు. 2019లో ఆమె జనసేన అభ్యర్థిగా నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కేవలం 12 వేల ఓట్లను మాత్రమే సొంతం చేసుకున్నారు. అయితే రాష్ట్రస్థాయి పొత్తులో భాగంగా 2024 ఎన్నికల్లో ఆమె జనసేన అభ్యర్థిగా నెల్లిమర్ల నుంచి రెండోసారి పోటీలో దిగారు. కూటమి అభ్యర్థిగా భారీ విజయం సొంతం చేసుకున్నారు. వైసీపీ అభ్యర్థి బొడ్డు కొండ అప్పలనాయుడు పై 39 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అయితే ఆ సమయంలో మిరాకిల్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 300 మంది ఉద్యోగుల ఖాతాల్లో జీతాల కంటే అదనంగా నగదు నిల్వలు చేశారన్నది ప్రధాన ఆరోపణ. సాధారణంగా లక్ష రూపాయలు జీతం ఉంటే.. ఒక్కొక్కరి ఖాతాలో రెండు లక్షల రూపాయల వరకు జమ చేశారు. అలా మూడు నెలల పాటు జమ చేసినట్లు ఇప్పుడు ఎన్నికల కమిషన్కు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు మిరాకిల్ మాజీ ఉద్యోగి ఒకరు. దీంతో ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు దర్యాప్తు చేయాలని ఆదేశించింది. ఒకవేళ మనీ లాండరింగ్ అని తేలితే మాత్రం కఠిన చర్యలు తప్పవు.

**కూటమిలో విభేదాలు..**

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి గెలిచిన నాటి నుంచి అనేక రకాల వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ముఖ్యంగా ఆమె వైఖరి కూటమిలో ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. వాస్తవానికి ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బలం ఉంది. 2019 ఎన్నికల వరకు మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడు ప్రాతినిధ్యం వహించేవారు. అయితే ఆయన వయోభారంతో బాధపడుతున్నారు. దీంతో కర్రోతు బంగారు రాజుకు టిడిపి బాధ్యతలు కట్టబెట్టారు చంద్రబాబు. రాష్ట్రంలోనే టిడిపి గెలిచే నియోజకవర్గంగా తీర్చిదిద్దారు బంగారు రాజు. లోకేష్ పాదయాత్ర విజయోత్సవ సభను భోగాపురం మండలంలో నిర్వహించడం వెనుక బంగారు రాజు ఉన్నారు. అయితే పొత్తులో భాగంగా ఈ సీటు జనసేనకు కేటాయించడంతో టీడీపీ శ్రేణులు ఆవేదనకు గురయ్యాయి. అయితే చంద్రబాబు సముదాయించడంతో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన లోకం మాధవి గెలుపు కోసం కృషి చేసింది టిడిపి శ్రేణులు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో బంగారు రాజుకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి దక్కింది. అయితే స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న లోకం మాధవి బంగారు రాజు తో పాటు టిడిపి క్యాడర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తరచూ వివాదాలు కొనసాగుతున్నాయి. ఎప్పటికప్పుడు హై కమాండ్లు దిద్దుబాటు చర్యలకు దిగుతూ వచ్చాయి. ఇప్పుడు ఏకంగా మనీ ల్యాండరింగ్ కేసు చిక్కుకోవడంతో కూటమికి ఇబ్బందికరంగా మారింది.

# గులాబీ పార్టీలో కొత్త గుబులు!

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. వరుస ఎదురైన ఓటములతో భారీ సంక్షోభంలో ఉంది. అయితే దాని నుంచి గట్టెక్కేందుకు భారీ ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపింది. అందులో భాగంగా జీవన్ రెడ్డిని పార్టీలోకి రప్పించేందుకు కసరత్తు ముమ్మరం చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తిరుగులేని ఇమేజ్ ఉన్న సీనియర్ నేత కావడంతో జీవన్ రెడ్డిని చేర్చుకునేందుకు ఆరాటపడుతోంది గులాబీ పార్టీ. దీంతో రాష్ట్రస్థాయిలో మంచి సంకేతాలు ఇవ్వాలని చూస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డి చేరికను చాలామంది లోకల్ నాయకులు వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.

**జీవన్ రెడ్డితో ఇబ్బందులు..**

ఒక్క జగిత్యాల కాదు.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలను శాసించారు జీవన్ రెడ్డి. గులాబీ పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీపై అలుపెరగని పోరాటం చేశారు. ఈ క్రమంలో జీవన్ రెడ్డి వల్ల గులాబీ పార్టీ క్యాడర్ ఇబ్బంది పడింది. అటువంటి జీవన్ రెడ్డిని తెచ్చి పార్టీలో కీలక పదవి ఇస్తే జై కొట్టేందుకు ఇష్టపడడం లేదు బిఆర్ఎస్ కేడర్ కు. ఎల్.రమణ లాంటి నేతలు ఇప్పటికే ఫుల్ సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారు. జీవన్ రెడ్డిని పార్టీలోకి తేవడమే కాదు.. సెక్రెటరీ జనరల్ హోదా కట్టబెడితే.. ఇన్ని రోజులు పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసిన నాయకులు మనస్థాపానికి గురవడం ఖాయమని తెలుస్తోంది. జీవన్ రెడ్డిని చేర్చుకున్న క్షణం చాలామంది నేతలు బయటకు వెళ్లిపోతారని ప్రచారం జరుగుతోంది.

**వారి పరిస్థితి ఏంటి**

కచ్చితంగా జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో మంచి పదవిని కోరుకుంటారు. కెసిఆర్ సైతం మంచి గుర్తింపు ఇస్తారు. కానీ ఇప్పటికే జిల్లాలో గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ వంటి సీనియర్ నేతలు పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చారు. జీవన్ రెడ్డికి ప్రాధాన్యం ఇస్తే ఈ ఇద్దరు నేతలు కు తప్పకుండా తగ్గుతుంది ప్రయారిటీ. వారి అనుచరుల్లో కూడా ఇదే ఆందోళన వ్యక్తం అవుతోంది. జీవన్ రెడ్డి పార్టీలోకి వస్తే పాత బిఆర్ఎస్ క్యాడర్లో మాత్రం చిలుక వచ్చే అవకాశం ఉంది. అందలం ఎక్కించేవారు అపరిచితులు అయితే.. అండగా ఉన్నవారు అన్యాయం అయిపోతారా అనే చర్చ కరీంనగర్ లోకల్ వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేస్తోంది.

**ఆహ్వానించ తగ్గదే అయినా..**

ప్రస్తుతం బీఆర్ఎస్ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జీవన్ రెడ్డి లాంటి మేధావి, సీనియర్ నేత పార్టీలోకి వస్తే మేధోపరమైన బలం చేకూరుతుంది. ఒక బలమైన కాంగ్రెస్ నేత.. దశాబ్దాలుగా అనుబంధం తెంచుకొని గులాబీ పార్టీలోకి వస్తున్నారు అంటే ఆహ్వానించదగ్గ విషయమే. కానీ ఎప్పటినుంచో పని చేస్తున్న క్యాడర్ అసంతృప్తికి గురి కావడం సహజం. దీనిని బిఆర్ఎస్ నాయకత్వం ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి



తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేరళ, తెలంగాణ మధ్య ఎన్నికలు కావివి: సీఎం రేవంత్



తిరువనంతపురం: కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు.

# వామపక్షాలకు కవిత గాలం!

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా ఇప్పుడు కమ్యూనిస్టులకు ఆమె దగ్గర అయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా ఆమె విడుదల చేసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

**కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ గా..**

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా కమ్యూనిస్టుల పాలనలో ఉన్న కేరళలోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు పార్టీ స్టార్ క్యాంపైనర్ గా వెళ్లారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. కేరళలో ఆయన సుడిగాలి పర్యటన సాగిస్తున్నారు. ఇటువంటి సమయంలో అక్కడ కమ్యూనిస్టులకు అండగా నిలబడ్డారు కల్వకుంట్ల కవిత. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని కోరుతూ ఒక ప్రత్యేక వీడియో విడుదల చేశారు. దీనిపై కమ్యూనిస్టు పార్టీ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముమ్ముందు తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ నేతలు కవిత పార్టీకి దగ్గర అయ్యేందుకు అవకాశం ఉంది . ఇది ముమ్మాటికి కవిత వ్యూహాత్మక విజయమే.

**రేవంత్ హవాకు బ్రేక్..**

ప్రస్తుతం కేరళలో కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నారు. అక్కడ అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ కూటమి సర్వశక్తులు ఒడ్డుతోంది. అందులో భాగంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ప్రయోగించింది. స్టార్ క్యాంపెయినర్ గా ఉన్న రేవంత్ రెడ్డి అక్కడ దూసుకుపోతున్నారు. ఏకంగా కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయ్ ను ఢీకొడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి కల్వకుంట్ల కవిత రెండు నిమిషాలకు పైగా నిడివి ఉన్న ఓ వీడియోను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీతో పాటు కేరళలో ప్రచారానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తీరును ఎండగట్టారు. తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కేరళ ప్రజలను మోసగించేందుకు సిద్ధపడిందని ఆమె ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు అంటూ తెలంగాణ జనాన్ని మభ్యపెట్టారని.. కేరళ ప్రజలను కూడా మభ్య పెట్టేందుకు అక్కడకు వచ్చారని.. ఆయన మాటలను నమ్మవద్దని కవిత కోరిన విధానం అక్కడ ఆకట్టుకుంటుంది.

**కమ్యూనిస్టులు వినియోగించుకుంటే..**

కేరళలో కవిత వీడియోను కమ్యూనిస్టులు చక్కగా వినియోగిస్తే మాత్రం మంచి ఫలితాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పైగా కవిత మరో అడుగు ముందుకు వేసి సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో దోపిడీ చేసిన సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ కేరళలో గెలవాలని చూస్తోందని ఆరోపించారు. అయితే కవిత వ్యూహాత్మకంగా కమ్యూనిస్టులకు అండగా నిలిచి తెలంగాణలో తన పార్టీకి బాటలు వేసుకుంటున్నారు. కెసిఆర్ అదే కమ్యూనిస్టులను దూరం పెట్టి చాలా తప్పిదాలకు పాల్పడ్డారు. ఎందుకంటే తెలంగాణలో కమ్యూనిస్టులకు ఇప్పటికీ బలం ఉంది. ఆ బలం చూసి కవిత ఒక అడుగు ముందుకు వేశారు.. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బావ సారూప్యత పార్టీలన్నీ ఒకే వేదిక పైకి వచ్చే అవకాశం ఉంది. తన తెలంగాణ ప్రజా జాగృతి పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో వామపక్షాలు తనకు సహకరిస్తాయని కవిత భావిస్తున్నారు. అందుకే ఈ వ్యూహాత్మక ఎత్తుగడవేసినట్లు స్పష్టం అవుతుంది. మరి కవిత ప్రయత్నాలు ఎంత వరకు వర్క్ అవుట్ అవుతాయో చూడాలి.




# సుమన్ టీవీ వేదికగా ఘనంగా పుస్తకావిష్కరణ

## డా. సూర్యదేవర రామకృష్ణ రచనలు ఆవిష్కరించిన కృష్ణవేణి



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** నగరంలోని సుమన్ టీవీ కార్యాలయంలో మంగళవారం విశిష్ట సాహిత్య కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రముఖ రచయిత డా. సూర్యదేవర రామకృష్ణ రచించిన ఐదు గ్రంథాలను ప్రముఖ సినీ గేయ రచయిత్రి, యాంకర్ కృష్ణవేణి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కృష్ణవేణి, డా. సూర్యదేవర రామకృష్ణ సాహిత్య ప్రతిభను కొనియాడారు. ఒకేసారి ఐదు విభిన్న గ్రంథాలను పాఠకుల ముందుకు తీసుకురావడం విశేషమని, ఈ రచనలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా, మార్గదర్శకంగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.డా. సూర్యదేవర రామకృష్ణ తమ రచనలను ఆవిష్కరించినందుకు కృష్ణవేణికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సాహిత్యం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో తాను రచనలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, రచయితలు, మీడియా ప్రతినిధులు పాల్గొని రచయితను అభినందించారు. కార్యక్రమం సాహిత్య వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## కందుకూరులో గోర రోడ్డు ప్రమాదం....!

**ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు హాస్పిటల్ కు తరలింపు**

**డిసిఎం,వాహనం టైరు పగిలి ఎదురుగా వస్తున్న షిఫ్ట్ కారును ఢీకొన్న డీసీఎం**







**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీశైలం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.రంగారెడ్డి జిల్లా కందుకూరు కేంద్రంలో మయూరి ఫ్రెష్ చికెన్ తరలిస్తున్న డీసీఎం వ్యాన్ టైరు పగిలి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న (టీఎస్28ఇఇ0025)షిఫ్ట్ టీజర్ కారును ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలైనాయి, పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు,ఈ ప్రమాదంలో కందుకూరు గ్రామానికి చెందిన సురసాని భరత్ రెడ్డి (30) తీవ్ర గాయాలతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. కారులోని మిగిలిన నలుగురు ప్రయాణికులు --- సురసాని రవీందర్ రెడ్డి (47), సురసాని స్వాతి (42),సురసాని అవినాష్ రెడ్డి (17), సురసాని తేజశ్రీ (15) గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మాధవన్ జి ఆసుపత్రికి తరలించారు.కందుకూరు గ్రామానికి చేరుకుంటుండగా నవారు బాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద మయూరి ఫ్రెష్ చికెన్ తరలిస్తున్న డీసీఎం డ్రైవరు నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్టుగా పోలీసులు భావిస్తున్నారు. డీసీఎం ఢీకొట్టగా షిఫ్టు కారు డ్రైవింగ్ చేస్తున్న భరత్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

న్యూఢిల్లీ,ఏప్రిల్: ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళలకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది.

## మరింత పటిష్టంగా కాలేజీ విద్య

మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ట్రెడిషన్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులాన్ని ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు కరికుల్యాన్ని రీ-స్ట్రక్చర్ చేసేలా చూడాలన్నారు. అలాగే యూనివర్సిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశంచేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.

# అమరావతికి రాజముద్ర!

ముగిసిన ఉమ్మడి రాజధాని గడువు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే అప్పట్లో ఆ మూడు రాజధానులకు న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. దీంతో ఆ బిల్లును వెనక్కి తీసుకుంది వైసిపి ప్రభుత్వం. మరోవైపు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగింది. విభజన చట్టంలో పదేళ్లపాటు ఉమ్మడి రాజధాని అని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన గడువు జూన్ 2, 2024తో ముగిసింది. అందుకే ఇప్పుడు అమరావతికి ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి వేరకు కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించింది. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టింది. లోక్ సభ తో పాటు రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొంది రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు వెళ్ళింది. ఆమె న్యాయ నిపుణులతో సంప్రదించి దానిపై సంతకం చేశారు. దీంతో కేంద్ర న్యాయశాఖ అమరావతి ఏకైక రాజధానిగా పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు.

**ఇక కేంద్రం నుంచి నేరుగా నిధులు..**

కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు రాజధానుల అంశానికి భయపడి మాత్రమే అమరావతికి చట్టబద్ధత అని అంతా భావించారు. కానీ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను పేర్కొంటూ 10 ఏళ్లపాటు గడువు విధించిన సంగతి తెలిసిందే.. ఆ గడువు జూన్ 2, 2024 తో ముగిసింది. అందుకే అమరావతిని ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది. అయితే ఈ పరిణామం వెనుక కేవలం జగన్మోహన్ రెడ్డిని అడ్డుకోవడం అనేది మాత్రమే కాదు. అంతకంటే లోతైన ఆర్థిక, చట్టపరమైన వ్యూహాలు ఉన్నాయి. ఈ చట్టబద్ధతతో అమరావతికి కేంద్ర ప్రభుత్వ సాయం, నిధుల విడుదల వంటి వాటికి మార్గం సుగమం కానుంది. గతంలో కేవలం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అమరావతి రాజధానిగా నోటిఫై చేసింది. ఇప్పుడు పార్లమెంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2026 అమలులోకి వచ్చింది. తద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులను నేరుగా పొందే హక్కు లభించింది. ఇప్పటికే వార్షిక బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను సర్దుబాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. వరల్డ్ బ్యాంక్ తో పాటు ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా ఈ నిధులు సర్దుబాటు చేయగలిగింది. ఇంకా మరో పదకొండు వేల కోట్ల రూపాయల వరకు వివిధ మార్గాల్లో సర్దుబాటు చేసింది. ఇప్పుడు కేంద్రమే నోటిఫై చేయడం ద్వారా నిధులకు బలమైన షూరిటీగా కేంద్రం ఉండనుంది.

**జగన్ కు డ్యామేజ్**

ఇకనుంచి రాజధానుల మార్పు అంటే కుదరని పని. అయినా సరే జగన్మోహన్ రెడ్డి చాలా తేలిగ్గా మాట్లాడుతున్నారు. తనను తాను సెల్ఫ్ గోల్ వేసుకుంటున్నారు. ఎందుకంటే రాజధానుల విషయంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ డ్యామేజ్ జరిగింది. అయినా గుణపాటాలు నేర్చుకోవడం లేదు. రాజధాని అనేది ఒక్క కార్యాలయం అనుకుంటే పొరపడినట్టే. అది ఒక వ్యవస్థ అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. పార్లమెంటు ఒకసారి రాజధానిని నోటిఫై చేసిన తర్వాత దానిని మార్చడం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో దాదాపు అసాధ్యం. ఒకవేళ మార్చాలనుకున్న మళ్లీ పార్లమెంట్ ఆమోదం కావాలి. అది ప్రస్తుత రాజకీయ సమీకరణల్లో అంత సులువు కాదు. కానీ జగన్మోహన్ రెడ్డి రాజకీయ అస్థిరత కల్పించాలన్న ఉద్దేశంతోనే అటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఎంత సైలెన్స్ పాటిస్తే అంత మంచిది అని కూడా చెబుతున్నారు.

**ఇక పెట్టుబడుల వరద..**

అయితే కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడంతో అమరావతికి పెట్టుబడులు పెట్టేవారు వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. ఎందుకంటే ప్రైవేట్ ఇన్వెస్టర్లలో ఉన్న సందిగ్ధత పూర్తిగా తొలగింది.. 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసింది. దానికి ఉన్న బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది. కానీ ఇప్పుడు పార్లమెంట్ ఆమోదంతో పెట్టిన ప్రతి పైసాకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని పారిశ్రామికవేత్తలకు తెలుసు. ప్రస్తుతం అమరావతిలో 56 వేల కోట్ల విలువైన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సింగపూర్ సంస్థలతో కుదుర్చుకున్న పాత ఒప్పందాలు మళ్లీ పట్టాలెక్కే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు చట్టబద్ధతతో చాలా సంస్థలు తమ ఆర్థిక కార్యకలాపాలు ప్రారంభించే ఛాన్స్ కనిపిస్తోంది. అమరావతికి చట్టబద్ధత అనేది ఒక రాజముద్ర. అది చెరిపేసే పరిస్థితి లేదు. అంత బలంగా దానిని రూపొందించారు సీఎం చంద్రబాబు. ఏకంగా కేంద్ర ప్రభుత్వానికి, జాతీయస్థాయిలో అన్ని రాజకీయ పార్టీలను ఇందులో భాగస్వామ్యం చేయడం ద్వారా.. అమరావతిని కదిలించలేని శక్తిగా మార్చేశారు. జగన్ చెబుతున్నవన్నీ తాత్కాలిక మాటలే కానీ.. అమరావతిని కదిలించే మంత్రదండం ఎవరి వద్ద లేదు అని ఆయనకు తెలుసు. కేవలం రాజకీయ మేకపోతు గాంబీర్యంలో భాగంగా ఆ వ్యాఖ్యలు చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హార్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది. అమెరికా, దాని మిత్రదేశాలే పురాతన నాగరికత కలిగిన ఇరాన్ నుంచి మరిచిపోలేని దెబ్బను రుచి చూస్తారంటూ పేర్కొంది. ఈ మేరకు దక్షిణ ఆఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

## వేసవి జాగ్రత్తలపై అవగాహన సదస్సు

**కార్మికుల ఆరోగ్యమే లక్ష్యం**

**మందమర్రి, ఏప్రిల్ 7 (క్రైమ్ మిర్రర్):** కార్మికుల ఆరోగ్య సంరక్షణకు సింగరేణి సంస్థ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోగ్య అధికారి డాక్టర్ పి.లోక్నాథ్ రెడ్డి తెలిపారు.వేసవి తీవ్రత నేపథ్యంలో గనుల వద్ద అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు.మంగళవారం మందమర్రి ఏరియాలోని కెకె-5 గనిపై ఉద్యోగులకు వేసవి జాగ్రత్తలపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఏరియా జీఎం రాధాకృష్ణ, డివై సీఎంఓ మధుకుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు,వాటి నివారణ చర్యలను వివరించారు. వడదెబ్బకు గురైనప్పుడు తీసుకోవాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు.ఎండల తీవ్రత దృష్ట్యా తరచూ మంచినీరు, ఓఆర్ఎస్,మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలని హెచ్చరించారు.గని మేనేజర్ శంభూనాథ్ పాండే, సేఫ్టీ ఆఫీసర్ చీకటి



రమేశ్ మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి సూచనలు పాటించాలని కోరారు.రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనలో ఆరోగ్యం కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఏ. రవళి,యూనియన్ నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చేశీదుకు కృషి చేస్తాం పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే.....

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చేశీదుకు కృషి చేస్తామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులతో మంగళవారం నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి శాఖ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలంటే మరో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని యూనియన్ నేతలు కోరారు. సమస్య పరిష్కారానికి త్వరలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సమావేశం అవుతామని ఎమ్మెల్యే గాంధీ, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోరుతూ ఇప్పటికే గతంలో ఎకరా భూమిని కేటాయించిన ఎమ్మెల్యే గాంధీ అందరికీ న్యాయం జరిగేలా మరొక సారి ఈ అంశంలో చొరవ చూపటం, ప్రెస్ అకాడమీ చైర్మన్ తో సమావేశం అవ్వటం శుభ పరిణామం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ సీనియర్ జర్నలిస్ట్ శ్యామ్, నియోజకవర్గ కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసీన్ తదితరులు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి జర్నలిస్టులకు సొంతింటి కల



నెరవేర్చేశీదుకు కృషి చేస్తామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులతో మంగళవారం నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి శాఖ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ

సందర్భంగా శేరిలింగంపల్లిలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలంటే మరో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని యూనియన్ నేతలు కోరారు. సమస్య పరిష్కారానికి త్వరలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సమావేశం అవుతామని ఎమ్మెల్యే గాంధీ, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోరుతూ ఇప్పటికే గతంలో ఎకరా భూమిని కేటాయించిన ఎమ్మెల్యే గాంధీ అందరికీ న్యాయం జరిగేలా మరొక సారి ఈ అంశంలో చొరవ చూపటం, ప్రెస్ అకాడమీ చైర్మన్ తో సమావేశం అవ్వటం శుభ పరిణామం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ సీనియర్ జర్నలిస్ట్ శ్యామ్, నియోజకవర్గ కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసీన్ తదితరులు పేర్కొన్నారు.

# కేకేఓసీపీలో కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) పర్యటన

## 'ఉత్పత్తికంటే రక్షణే ముఖ్యం'

**మందమర్రి, ఏప్రిల్ 7 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి కంటే కార్మికుల రక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) సాయిబాబు పేర్కొన్నారు. మంగళవారం మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (కేకేఓసీపీ)ను ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణతో కలిసి సందర్శించి భద్రతా ప్రమాణాలను సమీక్షించారు. గనిలోకి వెళ్లి క్వారీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపు పనులను పరిశీలించిన ఆయన, ప్రస్తుత పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే భద్రతా విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి, కార్మికుడు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గనిలో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, అజాగ్రత్తకు తావుండకూడదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో బీపీఏ రీజియన్ జీఎం (సేఫ్టీ) కె. రఘుకుమార్, ఎస్ఓ టు జీఎం లలితేంద్ర ప్రసాద్, కేకేఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య పాల్గొన్నారు. వీరితో పాటు సేఫ్టీ ఆఫీసర్ ఎన్. పైడయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్



ఎన్. వెంకటవంశిధర్, ఇన్‌చార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్ తదితరులు హాజరై క్వారీలోని పరిస్థితులను వివరించారు.

# అందరికీ ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి ఉండాలి




## ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలందరికీ ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి ఉండాలని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అందరికీ ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యాన్ని పెంపొందించే దిశగా తిరిగి సిబ్బంది నిరంతరం కృషి చేయాలని అలా చేయడం ద్వారానే పాండమిక్ ఓవిడ్ లాంటి వైరస్ వ్యాధులను సైతం అరికట్టగలిగాం ,డెంగ్యూ నివారించడంలో కూడా వైద్యాధికారులు తమ సిబ్బంది ముందంజలో ఉన్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి వసుంధర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న నిర్వహించే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని గ్రామస్థాయిలో వైద్య సేవలు అందించడం ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో ఆశా కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని గ్రామాల్లో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే అంతవరకైనా వారి సమయంలో 30 నిమిషాలు ప్రతిరోజు వ్యాయామం చేయాలని సమతుల్య ఆహారం తీసుకోవాలని ఒత్తిడికి తగ్గించుకోవాలని అప్పుడే ప్రజలు బిపి మధు మోహం ఉపకాయం గుండె జబ్బులు రాకుండా ఉంటాయని ఆరోగ్యంగా జీవించగలుగుతారని ప్రజలు ఇవేవీ పట్టించుకోకుండా జబ్బుల బారిన పడుతున్నారని హామీ తెలిపారు గ్రామాల్లో ఆశా కార్యకర్తలు వారి సేవలు ప్రశంసనీయమని వారిని ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా వారికి ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు ఆరోగ్య సిబ్బంది గర్భిణీ స్త్రీలు వృద్ధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# చనిపోయిన షెడ్డు నిర్మాణ కార్మికుని కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ లో నివాసం ఉంటూ రోజు లాగా పటాన్ చెరువు నియోజకవర్గం పాశంమైలారం ఇండస్ట్రీ ఏరియాలో షెడ్ నిర్మాణ పనిచేస్తుండగా భగవాన్ అనే కార్మికుడు ప్రమాదవశాత్తు షెడ్డు మూడో అంతస్తు పై నుంచి కింద పడిపోయాడు. అతని తలకి గట్టిగా తగలడంతో వెంటనే అక్కడ ఉన్న మేనేజ్ మెంట్ స్పందించి మల్లారెడ్డి హాస్పిటల్ లో జాయిన్ చేసి మూడు రోజుల నుడి చికిత్స పొందుతూ భగవాన్ అనే కార్మికుడు చనిపోయాడు. అతనికి భార్య ఒక పాప ఒక బాబు ఉన్నారు. ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఎవరు లేరు చిన్న వయసులో చనిపోవడం శోకసంద్రంలో కుటుంబ సభ్యులు మునిగిపోయారు. ఆ తర్వాత ఆ కుటుంబ సభ్యులకి తగిన న్యాయం జరగాలని ఆ కుటుంబానికి సంబంధించిన ఒక కార్మికుడు ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తెలుసుకొని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయ వద్దకు వెళ్లి ఆ కుటుంబానికి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన రవి హుటాహుటిన కంపెనీ యొక్క యజమాన్యం దగ్గరికి వెళ్లి భగవాన్ అనే కార్మికుడు చనిపోవడం జరిగిందని, ఆ కుటుంబానికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి రూ. 7,50,000/-ఏడు లక్షల యాభై వేల రూపాయలు చెక్కు రూపంలో కుటుంబానికి అందివ్వడం జరిగింది. భగవాన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.



# జమస్థాన్ పల్లిలో వైభవంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

## కనులపండువగ రాములోరి కళ్యాణం

## పట్టు వస్త్రాలు అందజేసిన మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

## ఘనంగా సన్మానించిన కమిటీ సభ్యులు



మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల పరిధిలోని జమస్తాన్ పల్లిలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవంలో బాగంగా సీతారామ చంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు..మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలు అందజేశారు. అర్చకులు అభిలాష్, కార్తీక్ లు కళ్యాణ తంతు నిర్వహించారు..భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణం తిలకించి తలంబ్రాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు..అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. గ్రామ సర్పంచ్ అందుగుల నరసమ్మ యాదయ్య లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలను శాలువాలతో సన్మానించారు..ఉప సర్పంచ్ ముంత మారేష్,మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి,ముంత యాదయ్య,జాజుల స్వామి,శంకర్,ముంత మారేష్,సైదులు,,జాజుల లక్ష్మయ్య,నకిరేకంటి యాదయ్య,ముంత యాదయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నకిలీ తాళాలతో వాహనాల వేట...

## ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడ్డ వ్యక్తి పట్టివేత....

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : మాధాపూర్ పోలీసుల దర్యాప్తులో వరుసగా వాహన దొంగతనాలకు పాల్పడుతున్న అలవాటు నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.3.50 లక్షల విలువైన 7 దొంగిలించిన బైకులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరూర్‌నగర్, కూకట్‌పల్లి ప్రాంతాలకు చెందిన వరాల మురళీధర్‌రావు అలియాస్ మురళి (44) కార్ డ్రైవర్‌గా పనిచేస్తూ, ఇళ్ల ముందూ, రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని నకిలీ తాళాలతో లాక్‌లు తెరిచి దొంగతనాలకు పాల్పడేవాడు. మాధాపూర్‌లో చందానాయక్ తండా రోడ్డుపై గస్తీ సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అతడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా సరైన పత్రాలు చూపించలేకపోవడంతో పాటు పారిపోవడానికి యత్నించగా పట్టుకున్నారు. విచారణలో అతడు పలు కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు అంగీకరించడంతో హైటెక్ సిటీ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో దాచిన 7 బైకులను స్వాధీనం చేసుకున్నారు. మాధాపూర్, సరూర్‌నగర్, కేపీహెచ్‌బీ, మధురానగర్, భోంగిర్ రూరల్, చెర్లపల్లి, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులను పోలీసులు ఛేదించారు. ఇదే వ్యక్తి గతంలో కూడా బేగంపేట్, అబిడ్స్, నిజామాబాద్, కామారెడ్డి, సైఫాబాద్, గాంధీనగర్, భోంగిరి, మియాపూర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో అనేక దొంగతనాలకు పాల్పడిన నేర చరిత్ర కలిగి ఉన్నట్లు వెల్లడైంది. కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న మాధాపూర్ క్రైమ్ టీమ్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 8-4-2026



# మిల్లర్ల ,దళారీల దోపిడీకి గురవుతున్న రైతులు

- కనిపించని ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం
- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు




**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ (గరిడేపల్లి) :** నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు ఎండనక వాననక రేయింబవుళ్ళు కష్టపడి పంట పండించి మిల్లర్ల దగ్గరకి దాన్యం అమ్ముకోవడం కోసం రైతులు వెళ్తే,ధాన్యం కొనుగోలు చేయకపోగా వారిని బిచ్చగాళ్ల కంటే హీనంగా హీనంగా చూస్తూ, ఇక్కడ నుండి వెళ్ళమని కసురుకుంటున్నారని, వారికి నచ్చిన విధంగా రోజుకో ధరను నిర్ణయిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారని, అయినా ఈ ప్రభుత్వానికి గానీ, ప్రభుత్వ అధికారులకు కానీ, ఏమీ పట్టనట్లుగా,చోద్యం చూస్తున్నారు తప్ప, రైతులకు అండగా నిలవడం లేదని ఇది చాలా దుర్మార్గం అని సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూఈ వేసంగి పంట చేతికి రావడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, అనేక రకాల తెగులు వచ్చినాకూడా ఎప్పటికప్పుడు క్రిమిసంహారక మందులను తెచ్చుకొని తెగుళ్ల బారి నుండి పొలాలను కాపాడుకొని పంట పండించి అమ్ముకొనటానికి వస్తే మిల్లర్లు, దళారీలు దోపిడీ చేస్తున్నారే తప్ప గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని ఆయన అన్నారు.మిల్లర్లు ఒకే ధాన్యాన్ని రోజుకో ధర నిర్ణయిస్తూ కొనుగోలు చేస్తుంటే ఈ అధికారులు కానీ ప్రభుత్వం గానీ అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని,రైతులు దోపిడీకి గురవుతున్నా కూడా,ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలోనే రైతులు గుర్తుకొస్తున్నారు తప్ప,ఎన్నికలలో రైతులతో ఓట్లు వేయించుకొని, ఆ తర్వాత రైతులను మర్చిపోవడం పరిపాటి మారిందదని ఆయన అన్నారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం గాని రైతు ఏడ్చిన రాజ్యం గాని బాగుపడ్డ దాఖలాలు ఈ ప్రపంచంలో లేవని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని ఆయన అన్నారు. తమది రైతు ప్రభుత్వం గా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతులు దోపిడీకి గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన అన్నారు. ఇప్పటికే రైతులు దోపిడీ కి నిరసనగా రోడ్లమీదకి వచ్చి ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తున్నారని, ఈ దోపిడీ ఇదే విదంగా ఉంటే రైతులు ప్రతి రోజు రోడ్లమీదకి వస్తారని ఇది ప్రభుత్వానికి తలనొప్పిగామారుతుందని ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గుర్తించి తగిన చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య,రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, కట్ట నరసింహారావు, పోకల నరసింహారావు, గోధుముల ఈశ్వర చారి,షేక్ నబిసాహెబ్, గోధుమల వెంకటేశ్వర్లు, అచ్చయ్య,షేక్ పీరిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ పహారా మధ్య.... భూ సర్వే చేపట్టిన రెవెన్యూ శాఖ

స్కూల్ కు కేటాయిస్తానే మేము భూములు ఇస్తాం

ఆందోళనగా మారిన తుర్కగూడెం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు మండల కేంద్రంలోని 78 వ సర్వే నంబర్ భూమిలో 20 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించనున్నారు.కొంతమంది రైతులు పాఠశాలకు భూమి ఇవ్వగా,,అదే గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని బాధితులకు సర్వే చేసి అందజేయడం జరిగింది..ఎలాంటి సంఘటనకు తావివ్వకుండా బారి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి,రెవెన్యూ శాఖ అధికారులు సర్వే చేపట్టి బాధితులకు అందజేశారు. ఆర్డీఓ వందనపు శ్రీదేవి, తహశీల్దార్ నరేష్, ఆర్ ఐ వంశీ, సిఐలు, ఎస్సై లు,పోలీసు,రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు..

# అక్రమంగా గ్యాస్ రీఫిలింగ్ చేస్తున్న షాపుపై రైడ్ చేసిన వనస్థలిపురం పోలీసులు

మూడు డొమెస్టిక్ సిలిండర్లు, 20 చిన్న సిలిండర్లు స్వాధీనం, కేసు నమోదు



**ఎల్బీనగర్ ఏప్రిల్ 7 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** నిన్న వనస్థలిపురం లోని సుష్మా థియేటర్ సమీపంలో, సుష్మా జంక్షన్ నుండి రైతు బజార్ వెళ్ళే రోడ్డులో గల మహదేవ్ హోమ్ అప్లియేన్సెస్ షాపులో అక్రమంగా గ్యాస్ ను రీఫిల్లింగ్ చేస్తుండగా వనస్థలిపురం పోలీస్లు షాపులో రైడ్ చేసి 3 డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు, 20 చిన్న సిలిండర్లు మరియు గ్యాస్ రీఫిల్లింగ్ కోసం ఉపయోగించే గ్యాస్ ఫిల్లింగ్ రాడ్ ను స్వాధీన పర్చుకొని షాపు యజమాని సురేంద్ర మరియు షాపులో పనిచేస్తున్న అభిషేక్ పైన కేసు నమోదు చేసారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ







## ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే లక్ష్యం: కలెక్టర్

**మంచిర్యాల, ఏప్రిల్ 7 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్ఎంఓలు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారులు డా. ప్రసాద్, డా. సుధాకర్ నాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత తదితరులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందిస్తున్నామని చెప్పారు.జిల్లాలో 25 ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె,పట్టణ దవాఖానాలు, మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య,నర్సింగ్ కళాశాలల ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షల వరకు పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు.జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, బెల్లంపల్లి, లక్షెట్టిపేటలో సేవలు విస్తరించామని తెలిపారు. భీమారం, కన్నేపల్లి మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశామని, చెన్నూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ పీహెచ్సీ ఏర్పాటు జరుగుతోందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్స్‌రే, ఫోటోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా 72 రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్షయవ్యాధి నియంత్రణ, మొబైల్ ఎక్స్‌రే సేవలు, కీటకజనిత వ్యాధుల నివారణ చర్యలు చేపడుతున్నామని చెప్పారు.మాతా శిశు సంరక్షణలో 100 శాతం గర్భిణీ నమోదు, ఆసుపత్రి ప్రసవాలు, టీకాలు, అసంక్రమణ వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 14 ఏళ్లు పైబడిన బాలికలకు హెచ్‌పీవీ టీకాలు అందిస్తున్నామని, ఆయుష్ వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు, నర్సింగ్ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటా

ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటారని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ న్యూ గౌతమ్ నగర్ లో డ్రైనేజీ మ్యాన్ హోల్ బ్లాక్ అయిందని, అలాగే కుంగిపోయిందని స్థానికులు వాట్సప్ ద్వారా సతీష్ గౌడ్ దృష్టికి మంగళవారం తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన జలమండలి మేనేజర్ హిందుజా తో కలిసి అయ్యా వీధులలో పర్యటించి సంబంధిత కాంట్రాక్టర్ స్వామికి సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. అవసరమైన చోటు నూతన పైపులైన్లను వేసి ఈ సమస్యను వెంటనే కొలిక్కి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, శశి, సాయినాథ్ గౌడ్, సురేందర్ నాయుడు, అబ్దుల్, మాలిక్, రహిమ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల నివసిస్తున్న బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనకి వినతి పత్రం అందించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో నిరుపేదలు నివసిస్తున్న పలు బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల విషయమై మంగళవారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన నీ ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. నిరుపేదలను నివసిస్తున్న బస్తీలతోపాటు మధ్యతరగతి ప్రజల ఆవాసాల్లోను కొన్ని ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థలు సరిగాలేవని ఆయా ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. వీటితోపాటు బస్తిలో ఉన్న ఖాళీ స్థలాల్లో కమ్యూనిటీ హాల్స్ ను నిర్మించి స్థానిక ప్రజలకు, మహిళా సంఘాలకు అందజేయాలని సూచించారు. గతంలో ప్రారంభమై కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ప్రారంభం కావాల్సి ఉన్న పనులను ప్రారంభించాలని రమేష్ సృజన కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరం

## లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ ఎఫ్) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. సూరారం కాలనీ వాసులు, ఎస్. అన్నపూర్ణ కి రూ .45,000/-గురుమూర్తి నగర్ వాసులు, మహమ్మద్ అజరుద్దీన్ కి రూ 50,000/-లాల్ బహదూర్ నగర్ వాసులు ,గెహ్లావుట్ ఘనశ్యామ్ కి రూ. 60,000/-సుభాష్ నగర్ వాసులు, కర్రోలు భారతి కి రూ. 60,000/-వెంకటేశ్వర కాలనీ వాసులు, బొంతి కుమారి కి రూ 60,000/-క్రిషి కాలనీ వాసులు, ముక్కర్ల హరీష్ కి రూ 37,500/-, షాపూర్ నగర్ వాసులు, గార్డస్ జ్యోతి కి రూ 60,000/- బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు



సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, మాజీ కార్పొరేటర్ పాల క్రిష్ణ, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, రషీద్, సంజీవరెడ్డి, బేకు శ్రీనివాస్, బైరి ప్రశాంత్ గౌడ్, కొలన్ జీవన్ రెడ్డి, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సంపంగి వెంకటేష్, ఉస్మాన్ పాల్గొన్నారు.



## కూకట్ పల్లి జేఎన్టీయూ యూనివర్సిటీకి బాంబు బెదిరింపు

### యూనివర్సిటీ లోని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో పోలీసుల తనిఖీలు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి లోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం లో మంగళవారం యూనివర్సిటీ కి సంబంధించిన మెయిల్ కి బాంబు పెట్టినట్లు బెదిరింపు లేఖ రావడం తో అప్రమత్తమైన యూనివర్సిటీ యంత్రాంగం పోలీసులకు సమాచారం అందించడంతో హుటా హుటిన పోలీసులు యూనివర్సిటీ లోని అడ్మిన్ బిల్డింగ్ లో తనిఖీలు చేపట్టారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు చిట్యాల పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ప్రకారం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతు పండించిన చివరి గింజ వరకు ధాన్యమును కొనుగోలు చేస్తామని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పట్టాను విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అకాల వర్షాలు పడే సమయం ఉంది కాబట్టి రైతులు ముందు జాగ్రత్తగా ధాన్యం కుప్పలపై తార్పాన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్,ఎమ్మార్వో ఎం విజయ్ కుమార్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నరా వినోద మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పగిడిమరి గిరిబాబు,ఆర్ ఐ జాని షరీఫ్,మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు,కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్ కుక్కల మోహన్,బొబ్బిలి సందీపా రామిరెడ్డి,కోనేటి ఎల్లయ్య దేశపాక లతా రాజేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,కోమటిరెడ్డి రామిరెడ్డి,అద్దెల లింగారెడ్డి,ఏళ్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలి

### అంజలి గార్డెన్ కమ్యూనిటీహాల్‌లో ఉచిత వైద్య శిభిరం



గండిపేట(క్రైం మిర్రర్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నాన్ కమ్యూనికబుల్ డిసిసెస్ నియంత్రణ కోసం ప్రతి డివిజన్‌లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా మంగళవారం అంజలి గార్డెన్స్ కమ్యూనిటీహాల్‌లో హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ క్యాంప్‌లో భాగంగా సాంపిల్ కలెక్షన్, మధుమేహం వంటి వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు శ్రీదేవి, సంధ్య, ఏఎన్ఎం నర్స్ యాదమ్మ, సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పాల్గొని తన ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో అసంవ్యాప్త వ్యాధులపై అవగాహన పెంపొందించడం, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందించడం, అలాగే ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఈ హెల్త్ క్యాంప్ ఉద్దేశమని ఎలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధోలు శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్, గంగాధర్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 3న బీటెక్ విద్యార్థిని భవనం పై నుండి కింద పడిన ఘటన అత్యంత బాధాకరం

## ఘటనకు పూర్తి బాధ్యత కళాశాల యాజమాన్యమే వహించాలి

### బాధిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి...ఎంఆర్‌పిఎస్ నాయకులు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** సూర్యాపేట జిల్లా, కోదాడ అనంతగిరి రోడ్డులో ఉన్న కిడ్స్ కాలేజ్‌ను ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ నాయకులు సందర్శించి, అక్కడ జరిగిన ఘోర నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 3వ తేదీన బీటెక్ విద్యార్థిని భవనం పై అంతస్తు నుంచి కిందపడిన ఘటన అత్యంత బాధాకరమైనదే, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్‌ను నేరుగా నిలదీసి, పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న విద్యార్థులను ప్రశ్నించి వాస్తవ పరిస్థితులను బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత కళాశాల యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని ఎంఆర్‌పిఎస్ నాయకులు స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి తక్షణమే రూ.40 లక్షల ఆర్థిక సహాయం అందించకపోతే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని గట్టి హెచ్చరిక జారీ చేశారు. కళాశాలలో ఆడ విద్యార్థుల భద్రత పూర్తిగా విఫలమైందని పేర్కొంటూ, వెంటనే కఠిన భద్రతా చర్యలు అమలు చేయాలని, గదుల వద్ద సేఫ్టీ గ్రిల్లులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధితురాలికి



అత్యుత్తమ వైద్య చికిత్స అందించడానికి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం మేల్కొని తక్షణ చర్యలు తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యమాలు, ఆందోళనలు, కాలేజీ ముట్టడులు చేపట్టడం తప్పదని ఎంఆర్‌పిఎస్ తీవ్రంగా హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు చింతాబాబు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, రాష్ట్ర నాయకులు మేళ్లచెరువు కృష్ణ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు పి. దమర్తి బాబురావు మాదిగ, టౌన్ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, ఎలమర్తి బన్నీ, కందుల జగదీష్, బచ్చులకూరి విజయ్, జిల్లపల్లి త్రివేలు తదితర ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

### ఇక నుంచి 5 కెజీల రెండు సిలిండర్ల సరఫరా.. రాష్ట్రాలకు సూచించిన కేంద్రం

న్యూఢిల్లీ,ఏప్రిల్7 :వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది.



## కార్మికుల సమస్యలను తెలుసుకున్న ఐఎన్టియుసి నాయకులు

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 7 క్రైమ్ మిర్రర్:** ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య అద్వర్యం లో మంగళవారం మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నికల్ స్టాఫ్ కి సరైన టూల్స్ లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అవుట్ డోర్ వర్క్ లకు వెళ్లే కార్మికులకు కన్వియన్స్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కన్వియన్స్ కొరకు కార్మికులు అడుగుతే కొందరు కింద స్థాయి అధికారులు కార్మికులను బెదిరిస్తూ మాట్లాడుతున్నారని తెలిపారు అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించక పోగా కొందరు కిందస్థాయి అధికారులు కార్మికులని బెదిరించే రీతిలో మాట్లాడుతున్నారని అన్నారు. వర్క్ షాప్ కార్మికుల సమస్యలు పై అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి ఐఎన్టియుసి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్,ఏరియా సెక్రటరీ దోరిశెట్టి చంద్రశేఖర్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రాజేందర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరం మదు,వేముల సత్తన్న,నాయకులు ఆకుల బాలకృష్ణ,తోట నర్సయ్య, పర్లాళి రమేష్, సదానందం,రెడ్డి ప్రభాకర్,రాజ్ కుమార్, నీలం శ్రీనివాస్, పురేళ్ళ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Email ID: crimemirrorts@gmail.com

9393 44 6188

# అవసరమైన ప్రతి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- 26 క్వింటాల నిబంధన ఎత్తివేయాలి • ఏప్రిల్ చివరి వరకు సాగర్ జలాలు విడుదల చేయాలి
- భూ కలిగి ఉన్న ప్రతి రైతుకు భూ భారతి లో పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి
- సాదాబైనమా దరఖాస్తులు పరిశీలించి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ధర్నా
- రైతులు చెమటోడ్చి పండించిన పంట కు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించే బాధ్యత ముగ్గురు మంత్రులదే
- రైతు సంఘం నేతలు నున్నా నాగేశ్వరరావు , బొంతు రాంబాబు






**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకుండా ప్రభుత్వం జాప్యం చేయడం వలన ఖమ్మం జిల్లా రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టం జరుగుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.అవసరమైన ప్రతి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎకరాకు 26 కింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతును తొలగించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, ఏప్రిల్ చివరి వరకు సాగర్ జలాలు అందించాలని,సాదాబైనమా దరఖాస్తులు పరిశీలించి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, భూమి కలిగిన ప్రతి రైతుకు భూభారతి పోర్టల్ ద్వారా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సకాలంలో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా క్వింటాకు 700, 800 రూపాయలు నష్టపోతున్నారన్నారు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 54 కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం ఏడు కేంద్రాలు ప్రారంభించి అక్కడ కూడా కాటాలు వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు , జిల్లా లో ఒక లక్ష ఎనభై వేల ఎకరాల్లో మొక్కజొన్న, రెండు లక్షల ఆరవై ఐదు వేల ఎకరాల్లో వరి పంట సాగు చేసిన నేపథ్యంలో వెంటనే అవసరమైన ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎకరాకు 26 గంటలు మాత్రమే కొనుగోలు చేయాలని విధించిన నిబంధన వల్ల ఖమ్మం జిల్లా రైతులకు తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందని రబీ సీజన్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సరాసరి 45 క్వింటాలు దిగుబడి వచ్చిందని ప్రభుత్వం కొనే 26 క్వింటాలు పోను మిగతా పంట ఎక్కడ విక్రయించాలని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలు సడలించి రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాల్లో లేదా మండలానికి ఒక కేంద్రం లో మాత్రమే కొనుగోలు చేస్తే రైతులు పంట విక్రయించడం సాధ్యం కాదని , వైరా,కొనిజర్ల, చింతకాని, బోనకల్ మండలాల్లో ఒక్కొక్క గ్రామంలో 5000 నుంచి 20వేల క్వింటాళ్ల వరకు మొక్కజొన్న దిగుబడి వచ్చి విక్రయానికి సిద్ధంగా ఉందని వాటినన్నిటిని మరొక చోటకు తరలించి అమ్ముకోవాలంటే రైతులు నరకయాతన పడే అవకాశం ఉందని మరొకవైపున అకాల వర్షాలు గాలి దుమ్ములు వస్తున్న నేపథ్యంలో రైతులకు అందుబాటులోనే కల్లాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా పాలేరు రిజర్వాయర్ కింద వరి పంట మరో 20 రోజులు ఉండే అవకాశం ఉందని సాగర్ జలాలు ఏప్రిల్ చివరి వరకు విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని ఉన్న పంటలు ఎండిపోకుండా కాపాడాలని డిమాండ్ చేశారు ఖమ్మం జిల్లాలో అనేక రెవెన్యూ గ్రామాల్లో రైతుల చేతుల్లో వారసత్వంగా ఉన్న భూములకు భూభారతి పోర్టల్ లో కూడా నిషేధిత జాబితాలో చూపించారని దీని వల్ల రైతులకు హక్కులు లేక అవసరాలకు విక్రయించుకోలేక బ్యాంకుల్లో అప్పులు కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఉందని నిషేధిత జాబితాలో ఉన్న భూములను ఆ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సాదా బైనమా దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులందరూ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు నేలకొండపల్లి బోనకల్ మండలాలను ప్రయోగాత్మకంగా రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యలు పరిష్కరిస్తామని గత జూన్ లోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ఇప్పటివరకు ఒక్క రైతు కూడా పట్టాదారు పాసు పుస్తకం జారీ చేయలేదని భూ సమస్యల జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నాయన్నారు భూభారతని అమలు చేసి భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేయకపోతే మంత్రులు భాధ్యత వహించాలి ఉంటుంది అన్నారు, ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అను దీప్ కి రైతు సమస్యలు పరిష్కారం చేయాలి అని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, బండి రమేష్,ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ,గొడవర్తి నాగేశ్వరరావు వాసిరెడ్డి ప్రసాద్, బిక్కు సాని గంగాధర్,దొండపాటి నాగేశ్వరరావు, రచ్చా నరసింహారావు, నల్లమోతు మోహన్ రావు, గూడ్దూరి ఉమ, సిఐటియు జిల్లా నాయకులు వై విక్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎర్రా శ్రీనివాసరావు,లత,సునిత, మల్లెంపాటి రామారావు, శ్రీనివాసరావు, ప్రతాప్ నేని వెంకటేశ్వరరావు, ఉపేందర్, రమేష్, కృష్ణ , దొంగల తిరుపతిరావు, యంఏ జబ్బార్, ఆనందరావు, నరేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేయడం పోలీస్ శాఖ బాధ్యత అని మరోసారి నిరూపితమైంది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన ఘటన వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం సుమారు 11:00 గంటల సమయంలో ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన ఉడుత నరసింహా అనే వ్యక్తి తనను తన గ్రామానికి చెందిన మర్రి చంద్రయ్య అనే వ్యక్తి కర్రతో కొట్టగా, గాయపడిన అతను స్థానిక రేణుకా దేవి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ వారు ఎమ్మెల్సీ కోసం పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా అతను పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉండగా వెంటనే వలిగొండ ఎస్ ఐ యుగేందర్ ఆదేశాల మేరకు, ఏఎస్ఐ జాఫర్,టెక్ టీమ్ కానిస్టేబుల్స్ అనిల్,శంకర్,మహిళ కానిస్టేబుల్ సింధుతో పాటు సంఘటన స్థలానికి స్వయంగా వెళ్లి బాధితుడిని పరామర్శించి,అతని నుండి ఫిర్యాదును స్వీకరించారు.బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్-సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి,కేసును బి ఎన్ ఎస్ చట్టం ప్రకారం నమోదు చేశారు.పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా కూడా ప్రజలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని ఈ ఘటన స్పష్టంగాతెలియజేస్తోంది.యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అవసరమైన సందర్భాల్లో పోలీసులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారు.

## భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతాం

### బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తు భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం చేస్తామని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ తన నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పగించినందుకు రామచందర్‌రావుకి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని బూత్ స్థాయి నుంచి సంస్థగతంగా పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి అహర్నిశలు కషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. 2028 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా సమష్టిగా అందరూ కలిసి కట్టుగా అహర్నిశలు కృషి చేయాలని సందర్భంగా తెలియజేశారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద పర్జలకు వివరించి పేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని తెలిపారు.

## ఘనంగా బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ అడికే మహేందర్ జన్మదిన వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ అడికే మహేందర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ ఇన్‌చార్జీ వెంకటరమణగుప్తా, కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, మన్మోహన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్‌ముదిరాజ్, రామారావు రాథోడ్, శేఖర్, అంజయ్య, బల్ల శ్రీనివాస్‌యాదవ్, రాజ్‌కుమార్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ఆదిభట్లలో ఆత్మహత్య యత్నం...

### పోలీసుల చాకచక్యంతో తప్పిన ప్రాణాపాయం..

**క్రైమ్ మిర్రర్, ఇబ్రహీంపట్నం :** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పరిధిలో మంగళవారం జరిగిన ఆత్మహత్య యత్నం ఘటన స్థానికంగా కలకలం రేపింది. అయితే, పోలీసులు సమయానికి స్పందించడంతో ఒక నిండు ప్రాణం కాపాడబడింది. వివరాల్లోకి వెళ్తే... పెట్రోల్ మొబైల్ వాహనానికి 100 నంబర్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఒక వ్యక్తి ఆత్మహత్యకు యత్నిస్తున్నాడని, అతని పేరు రవిరాజ్ అని తెలిపి వెంటనే రక్షించాలని కాల్ చేసిన వ్యక్తి కోరాడు. దీనిపై వెంటనే స్పందించిన హెడ్ కానిస్టేబుల్ బి. బాలరాజు, డ్రైవర్ ఏఆర్పీసీ రాజేందర్ ఘటనపై చర్యలు ప్రారంభించారు. కాల్ చేసిన వ్యక్తి భార్య ఫోన్ ద్వారా ఆత్మహత్యకు యత్నిస్తున్న రవిరాజ్‌తో మాట్లాడే ప్రయత్నం చేసినా, అతను తన స్థానం తెలియజేయడానికి నిరాకరించాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు సీఐ రవికుమార్, ఎస్ఐ డి. వెంకటేష్‌లకు తెలియజేయగా, వారు టెక్నాలజీ సహాయంతో అతని లైవ్ లొకేషన్ ట్రేస్ చేశారు. ఆ సమాచారం ఆధారంగా పోలీసులు ఇబ్రహీంపట్నం పరిధిలోని సాయిగూడెం గ్రామానికి చేరుకున్నారు.

అక్కడ రవిరాజ్ అపస్మారక స్థితిలో కనిపించడంతో, పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ పోలీసులు వెంటనే అతన్ని పెట్రోల్ వాహనంలో తీసుకుని సమీప అంబులెన్స్‌కు తరలించారు. అనంతరం చికిత్స కోసం ఏవీఎస్ హాస్పిటల్‌కు పంపించారు. పోలీసులు అతనితో మాట్లాడి, కుటుంబ సభ్యులను కూడా ఆసుపత్రికి రప్పించారు. ప్రస్తుతం రవిరాజ్ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. సమయానికి స్పందించి ప్రాణాన్ని కాపాడిన ఆదిభట్ల పెట్రోల్ మొబైల్ సిబ్బందిని సీఐ రవికుమార్ అభినందించారు.

## మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం




### షీ టీమ్స్ కార్యాలయాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 07 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలోని షీ టీమ్స్, ఎహెచ్టీయు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. ముందుగా షీ టీం, ఎహెచ్టీయు కార్యాలయ పరిసరాలను పరిశీలించారు.మహిళలపై లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్, ఇతర ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యలని తెలియజేసుకోవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి పిలిచి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు. మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం, వారితో వెట్టిచాకిరీ చేయించడం, వ్యభిచారంలోకి లాగడం ,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఎహెచ్టీయు సిబ్బంది భాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఎహెచ్టీయు మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు.

# దేశాభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ తీసుకుంటున్న చర్యలు బేష్

## అభివృద్ధి, సంక్షేమాల్లో దూసుకుపోతున్నాం ...ఏ ఎన్నికలు వచ్చిన అందులో బీజేపీదే విజయం

## తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్.రామచందర్‌రావు

**గండిపేట(క్రైం మిర్రర్):** దేశాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ తీసుకున్న నిర్ణయాలు భారతదేశాన్ని అంతర్జాతీయ దేశాలతో సమానంగా కూర్చోబెడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్.రామచందర్‌రావు అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు బొక్క బాల్‌రెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పర్‌పల్లిలో పార్టీ జెండా ఆవిష్కరణ, నూతన సభ్యుల చేరిక కార్యక్రమాలు భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చిన అందులో బీజేపీ పార్టీ అధికారం సాధిస్తు వస్తుందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమాలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రధానమంత్రిగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భారతదేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తు వస్తుందన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ఇప్పుడున్న కాంగ్రెస్



ప్రజలకు చేసిందేమి లేదన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధమవుతున్నారన్నారు. అందుకు అనుగుణంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి పని చేయాలన్నారు. బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, వై శ్రీధర్, మల్లారెడ్డి, సందీప్ ముదిరాజ్, ఎస్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుగుచెరువు నరేందర్ బీజేపీలో చేరగా వారితో పాటు రాకేష్ లింగాల, పీట్ల రవీందర్, కిరణ్ ఆదిరాల, ఆదిరాల రాజ్‌కుమార్, అమీర్‌పేట్ మధు, పీట్ల మహేష్, రాకేష్ పేట, తరుణ్ మద్యపాగా, మనోజ్ ఆదిరాల, మనోజ్ సన్న, కొల్లిపాక సాయి, శివ ఈదులకంటి, సాయిరాజ్ దర్గా, విశాల్ ఆదిరాల, నాగేంద్ర(బాబీ), లక్ష్మణ్ తమ్మిశెట్టి, రాము తమ్మిశెట్టి, సిద్దు కొయడ, మనోజ్(బన్నీ), విజయ్ పేట, చంద్రకాంత్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి

**గండిపేట(క్రైం మిర్రర్):** ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి వరంలా పని చేస్తుందని మాజీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ క్వార్టర్స్?లో నివాసం ఉంటున్న గోపాల్‌సింగ్ లోధా కుమారుడు పీయూష్‌సింగ్(10 సంవత్సరాలు) న్యూరో సమస్యతో బాధపడుతూ నిమ్స్? ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాలుడి శస్త్ర చికిత్స కోసం సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చుఅవుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థికంగా బలహీన పరిస్థితుల్లో ఉన్న బాలుడి తండ్రి గోపాల్‌సింగ్ మణికొండ మాజీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డిని సంప్రదించారు. ఈ విషయాన్ని ఆయన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.5 లక్షల ఎల్‌వోసి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... నిరుపేదల వైద్య అవసరాలకు ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుదోల్ శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్‌కుమార్, గంగాధర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికుల పరిరక్షణ దినం




గండిపేట(క్రైం మిర్రర్): ఆర్టీసీని, ఆర్టీసీ ఆస్తులను పరి రక్షించాలని టీజీఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం రాజేంద్రనగర్ బస్సు డిపో ముందు ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీ పరిరక్షణ దినాన్ని పాటించారు.. ఆర్టీసీ కార్మికులు డిమాండ్లతో కూడిన బ్యాడ్జిని ధరించి విధులకు హాజరైయ్యారు. ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ డిపో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీని ఆర్టీసీ ఆస్తులను పరిరక్షించాలని అన్నారు. బస్ భవన్ లోని ఏ బ్లాక్ పై ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆస్తులపై చేసిన నిర్ణయం సరైన విధంగా అమలు చేయాలని కోరారు. విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకే అవకాశం ఇవ్వాలని అన్నారు. కార్మికులను ఇతర జిల్లాలకు బదిలీ కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని కార్మికులను కోరారు. డ్రైవర్ మెకానిక్ ల బదిలీల ప్రక్రియను ఆపాలని కోరారు. కార్మికుల ట్రాన్స్ఫర్స్, రి క్యాటగి రైజేషన్ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులపై విపరీతమైన పనిభారాన్ని పెంచి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితులలో సమాచారమిచ్చి డ్యూటీలకు రాని యెడల అట్టి దినమును కార్మికుల కు ఆబ్సెంట్ వేసి కార్మికులకు ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారు.కార్మికులకు తప్పనిసరిగా మస్టర్ కు రెండు సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కోశాధికారి జి రవికుమార్, అగ్రయ్య, కమలేష్, కృష్ణ, శ్రీనివాస్, వాజిద్ భాయ్, జంగయ్య, ఎన్ఎస్ రావు, కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 07, క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఇండ్ల నిర్మాణాల ప్రగతిని విప్ బీర్ల ఐలయ్య సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు



సొంత ఇంటి కళ నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇండ్లకు గృహప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వంగపల్లి ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కరెంట్, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు వంటి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా మంచినీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీరాములు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలి

### ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత...

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

### జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 07, క్రైమ్ మిర్రర్ :** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో హెల్త్ వీక్ -- డే-2 కార్యక్రమం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అద్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 7న నిర్వహించే ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని"ఆరోగ్యం కోసం కలిసికట్టుగా -- విజ్ఞానానికి అండగా నిలబడదాం" అనే 2026 ప్రచార నినాదంతో కార్యక్రమంను ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు అన్ని ఎన్. క్యూ.ఏ. ఎస్ సర్టిఫికేషన్‌కు సిద్ధంగా ఉండాలని, ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో మెరుగైన వైద్య సేవలను పేద ప్రజలకు అందించాలని సూచించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 68 మంది ఆరోగ్య సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.మనోహర్ మాట్లాడుతూ.. జిల్లాలోని సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేయాలని, సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రమైన పరిసరాలు,సమతుల ఆహారం, నియమిత



వ్యాయామం ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ముఖ్యంగా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు శుభ్రంగా ఉండేలా చూసుకోవడం,నీటి నిల్వలు లేకుండా దోమల వ్యాప్తిని నివారించడం అత్యవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ప్రోగ్రాం అధికారులు డా. యశోద, డా. వీణ, డా. వంశీ కృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, డా. ఇందిర మణి, గైనకాలజీ విభాగం హెచ్‌వోడి, వైద్యాధికారులు, వైద్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గౌతమ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభా పురస్కారాల వేడుక

### ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షీల్డులు, మెడల్స్ పంపిణీ

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లిలోని గౌతమ్ పాఠశాలలో వార్షిక పురస్కారాలను అత్యంత వైభవంగా ప్రదానం చేశారు. వివిధ విద్యా విభాగాల్లో మరియు సబ్జెక్టుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. పాఠశాల స్థాయి క్లాస్ టాపర్స్‌తో పాటు ఐఐటి, కంప్యూటర్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ ఒలింపియాడ్ వంటి విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా షీల్డులు, మెడల్స్, మెరిట్ సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు గెల్లా జగన్ మోహన్ రావు, సన్‌సాఫ్ట్ కంప్యూటర్ ఎండీ ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, సాంకేతికతపై పట్టు సాధించినప్పుడే అద్భుతమైన అవకాశాలు అందుకోవచ్చని సూచించారు.పాఠశాల




వ్యవస్థాపకుడు కనపర్తి నాగేంద్ర రావు, కరస్పాండెంట్ కనపర్తి కోటేశ్వర రావు, ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వర రావు ప్రసంగిస్తూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకే ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చక్రధర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల విజయాన్ని అభినందించారు.

# జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

### గ్రంథాలయంలో పాఠకులకు అనుకూల వాతావరణం కల్పించాలి...

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 07,క్రైమ్ మిర్రర్ :** గ్రంథాలయాలలో పాఠకులకు మరింత అనుకూలంగా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల సంఖ్య,వాటిలో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రంథాలయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, ఇంకా కల్పించాల్సిన సదుపాయాలపై గ్రంథాలయ ఛైర్మన్, సెక్రటరీలతో చర్చించారు. పాఠకులకు మరింత అనుకూలంగా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రంథాలయంలో పోటీ



పరీక్షలకు సిద్ధమవుతున్న యువతతో మాట్లాడిన కలెక్టర్ వారు ఏఏ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా, ఇంకా ఏవైనా పుస్తకాలు కావాలా అని అడిగి వారి అభిప్రాయాలను సేకరించారు.గ్రంథాలయంలోని పుస్తకాల పరిస్థితిని పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, సెక్రటరీ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం ఇద్దరు వార్డెన్ల సస్పెన్షన్...



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 07 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు మరియు వివిధ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలు, విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, పరిశుభ్రత, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి లోపాలు గమనించిన చోట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇల్లందు వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి ఎదుట ప్రైవేట్ అంబులెన్స్ నిలిపి ఉంచడం గమనించి దాని అవసరం, అనుమతులపై అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రి ఆవరణలో ప్రైవేట్ కార్యకలాపాలు నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ తగిన వివరణ ఇవ్వాలని ఆర్ఎంఓను ఆదేశించారు. ఇన్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేసి కేసుల సంఖ్య, సేవల నాణ్యతపై ఆరా తీశారు. ఈ ప్రాంతంలో డయాలసిస్ కేసులు అధికంగా నమోదవుతున్న కారణాలను అధ్యయనం చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించి విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ఆసుపత్రికి అవసరమైన అంబులెన్స్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఒక బాధితుడు అందజేసిన వినతి పత్రంపై స్పందించిన కలెక్టర్, అత్యవసర సమయంలో ప్రవేట్ అంబులెన్స్ మాట్లాడుకున్నప్పటికీ అధిక డబ్బు ఆశతో నిర్లక్ష్యం వహించడం వల్ల రోగి మరణించిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్ సేవల్లో నిర్లక్ష్యం జరిగిందని భావిస్తూ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. అత్యవసర సేవల్లో ఎటువంటి లోపాలు సహించబోమని స్పష్టం చేశారు. అనంతరం ఇల్లందు ట్రైబల్ వెల్ఫేర్ ఎస్టీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, వంటశాలలో సిద్ధం చేస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం విభిన్న వంటకాలు అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల పోషణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి సరుకుల నాణ్యత, నిల్వ విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులతో ముచ్చటించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని భవనం మరమ్మతులు, ఫ్యాన్లు, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు, భోజన నాణ్యత, బోధనపై వివరాలు తెలుసుకున్నారు. భోజనం సమయానికి సంబంధించి సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకపోవడం, మెనూ పాటించకపోవడం మరియు పరిశుభ్రత లోపాలు గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించబోమని స్పష్టం చేస్తూ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వార్డెన్ భరత్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఇల్లందు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్‌కు విద్యార్థులు వార్డెన్ సిబ్బంది ఎవరు లేకపోవడం గమనించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వసతి గృహ నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించడంతో సంబంధిత వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, నిర్ణీత సమయానికి భోజనం సిద్ధం కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది విధుల్లో లోపాలు గమనించి వార్డెన్‌ను హెచ్చరించారు. విద్యార్థులకు సమయానికి నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం తప్పనిసరి బాధ్యత అని స్పష్టం చేశారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఇద్దరు వార్డెన్లను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశిస్తూ, విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత విషయాల్లో అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. విద్య, వైద్యం మరియు సంక్షేమ రంగాల్లో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.



## భూములు కొల్పోతున్న రైతులకు బీఆర్ఎస్ మద్దతుగా ఉంటుంది

**గండిపేట(క్రైం మిర్రర్):** భూములు కొల్పోతున్న రైతులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. భూములు కొల్పోతున్న రైతులకు మద్దతుగా పరిగి ప్రాంతానికి వెళ్తున్న సంకల్పంతో మాజీ మంత్రులు హరీష్‌రావు, సబితాఇంద్రారెడ్డిలను పోలీసులు గృహ నిర్బంధం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం మణికొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పరిగిలో రైతులకు మద్దతు తెలిపిందుకు బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు బయలుదేరుతున్న తరుణంలో ఇలా అరెస్టు చేయడం దారుణమన్నారు. మాజీ మంత్రులు స్వేచ్ఛగా వదులుగా వారు రైతుల బాగు కోసం, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తున్న వారికి అండగా ఉండటానికి వెళ్తున్న మాజీ మంత్రులను అప్పా జంక్షన్ వద్ద ఆపి అరెస్టు చేయడం, రైతుల క్షేమ సమాచారాలు తెలుసుకోవడం కూడా నేరమేనా అని ప్రశ్నించారు. రైతులు తలపెట్టిన కార్యక్రమాలకు మద్దతుగా వెళ్లే ప్రజా నాయకులను అడ్డుకోవడం, గృహ నిర్బంధాలు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని, రైతుల బాధలను తెలుసుకోవడానికి వెళ్లడమే తప్పా అని నిలదీశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ వ్యతిరేక విధానాలకు చెంపపెట్టులా ప్రజలే సమాధానం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, రూపారెడ్డి, సుమనళిని, షఫేక్ ఆరిఫ్, రేఖ, వెంకట్, రవిసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఈ నెల 19న నిర్వహించనున్న హిందూ సమ్మేళన గోడపత్రిక ఆవిష్కరణ



గండిపేట(క్రైం మిర్రర్): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మణికొండలో ఈ నెల 19న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సమ్మేళన గోడ పత్రికను ఆవిష్కరించారు. భారత దేశం మొత్తంగా హిందూ సమాజాన్ని ఏకం చేయడానికి, సనాతన ధర్మ పరిరోణకు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా భక్తి, సంస్కృతిక సామాజిక ఐక్యతపై చర్యలు, ఉపన్యాసాలు నిర్వహించడానికి హిందూ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మణికొడ శ్రీరామ్‌నగర్, సెక్రటేరియట్ కాలనీ, గోల్డెన్ టెంపుల్ వెనుక వైపు రోడ్డు నెంబర్ 10లో ఏప్రిల్ 19 ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు తలపెట్టిన కార్యక్రమానికి కులమతాలకు అతీతంగా హిందువులంతా బంధువులం అనే భావనతో ప్రతి హిందూవు ఈ సమ్మేళన ఉత్సవాలలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌నగర్ కాలనీ హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణింద్ర గొల్లపల్లి, సహ కార్యదర్శులు మోహర్ జ్యోతి, దిలీప్ కక్కడ్, సమితి సభ్యులు బాల భారతి, బండి శంకర్, జనార్ధన్‌రావు, రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్షాకోట్‌లో కాంగ్రెస్ పార్టీకి షాక్

**బీఆర్ఎస్ వైపు ప్రజల మద్దతు వెల్లువ..నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి బీఆర్ఎస్ పార్టీలో చేరిక**



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ప్రజా సేవలో గుర్తింపు పొందిన నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్‌చార్జి రావులకోళ్ల నాగరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు ఒకేసారి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి సమక్షంలో లక్ష్మీబాయి, వారి అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఉన్న ఆవేధన, అసంతృప్తి ఈ చేరికల రూపంలో బయటపడుతుందని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి ఒక్కటే తెలంగాణకు నిజమైన దిశను చూపిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో ప్రజలకు చూపించిది కేవలం నిరాశ మాత్రమే అన్నారు. హైడ్రా పేరుతో బుల్డోజర్లు నడిపి సామాన్య ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ అభివద్ధి పేరుతో ప్రజలను భయపెట్టి వాళ్ల ఇళ్లను కూల్చే పరిస్థితి తీసుకోచ్చారని మండిపడ్డారు. లక్ష్మీబాయి వారి అనుచరులతో కలిసి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారి సేవలు బిఆర్ఎస్ పార్టీ ఉపయోగించుకుంటుందని అన్నారు. పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇక ప్రజలే తగిన సమాధానం ఇవ్వబోతున్నారని అన్నారు. మా ఇల్లు కూల్చొద్దని మా బతుకులను నాశనం చెయ్యొద్దని ఎంత మొరపెట్టుకున్నా ప్రభుత్వానికి వినిపించని పరిస్థితి ఏర్పడిందని, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆందోళనతో ఉన్నారని బాగోద్వేగంతో అన్నారు, ప్రజల కోసం నిజంగా పోరాడేది ఎవరో చూసి నేను బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని బాధిత ప్రజల పక్షాన నిలబడటమే నా లక్ష్యం, రాబోయే ప్రతి ఎన్నికలలో బిఆర్ఎస్ గెలిపే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అభివృద్ధి జరుగుతుందేమోనని ఆశ ఆవిరైపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే పరిస్థితి కనిపిస్తుందని లక్ష్మీబాయి అన్నారు, మూసీ నది పేరుతో ఎస్ టి పి ప్లాంట్ పేరుతో హైడ్రా,బుల్డోజర్లతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలను రోడ్డుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మా ఇండ్లను కూల్చవద్దని మా ప్లాట్లను లాక్కోవద్దని ఎంతో కష్టపడి పైసా పైసా కూడా పెట్టుకుని బ్యాంకులతో రుణాలు తీసుకొని ఇండ్లు కట్టుకున్నామని మా బతుకులు ఆగం చేయొద్దని ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న కనికరం చూపెట్టలేదని, ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు ధర్నాలు రాస్తారోకోలు ఆందోళనలు చేసిన స్థానిక ప్రజాప్రతినిధులకు నోరు మూగబోయిందని ప్రజల అక్రందనలు స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదని వారి తరపున స్థానిక ఎమ్మెల్యే ఏ రోజున బహిరంగంగా మద్దతు ప్రకటించలేదని, మాట్లాడింది లేదని లక్ష్మీబాయి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బాధితుల పక్షాన నిలబడాలని నిర్ణయించుకొని ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని లక్ష్మీబాయి అన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్,మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, పాండు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్ నాయకులు శ్యాముల్, చంద్రశేఖర్, శాంతి కుమార్, కీర్తి కాంత్, రాజ్ కుమార్, మహేష్,రాజేష్,కార్తీక్, నవీన్, డింపు, సన్నీ, యాదగిరి, నాగరాజు,పక్రుదిన్, మురళి,చంద్రశేఖర్, సంతోష్, అప్రోచ్, ఇస్మాయిల్, మాలిక్ హబీబ్, హయత్, జస్సీమ్, జిలాని,ఇబ్రహీం, మహమ్మద్, హమీద్, మహమ్మద్ గులాం రసూల్, తదితరులు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మోహమ్మద్ ఖలీల్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శిగా కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు మోహమ్మద్ ఖలీల్ నియమితులయ్యారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,లు కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మోహమ్మద్ ఖలీల్ కు జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మాజీ కో ఆప్షన్ సభ్యుడు మోహమ్మద్ ఖలీల్ నియామకం పట్ల కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మోహమ్మద్ ఖలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తనకు జిల్లా కార్యదర్శిగా సముచిత స్థానం కల్పించడం పట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి,కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి,రాష్ట్ర,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులు ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 13వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను మంగళవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. కల్వకుర్తిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ లు బోద నర్సింహా, రాజేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు హోటల్ శ్రీను, ఏహియా ఖాన్, గణేష్, మజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, పడకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బండ్లగూడలోని బట్టల దుకాణంలో అగ్ని ప్రమాదం



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడలో మంగళవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. వివరాల ప్రకారంలో బండ్లగూడలో యజమాని సిద్ధి వినాయక టెక్స్‌టైల్స్ బట్టల షాప్‌ను నిర్వహిస్తున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే రాత్రి షాప్‌కు తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోయారు. షాపులో ఎవరు లేని సమయంలో ఉదయం ఒక్కసారిగా షాపులో నుంచి మంటలు వచ్చాయి. దీంతో దట్టమైన పొగలు సైతం కమ్ముకున్నాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రెండు ఫ్లోర్‌లో ఉన్న సిద్ధి వినాయక టెక్స్‌టైల్ షాపులోని బయటలు అగ్నికి ఆహుతైయ్యాయి. పెరిగిన ఉష్ణోగ్రత వల్ల షాట్ సరరీ?యకట్ అయి అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చునని అధికారులు భావిస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మాతృ మరణాలు , శిశు మరణాలు ను సున్నాకి చేరేలా కృషి చేయాలి**

**ఫోన్ స్క్రీన్ టైం గణనీయంగా తగ్గించాలి**

**శారీరక దృఢత్వంతో మానసిక ఆరోగ్యం మెరుగు**

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రతి ఒక్కరి ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా అతిపెద్ద సంపద ఆరోగ్యమని, ఆరోగ్యం లేకుండా కోట్ల సంపద ఉన్నా ఉపయోగం లేదని తెలిపారు. వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది మానవాళి బాధలను తగ్గించే గొప్ప సేవలో ఉన్నారని, సమాజంలో వారికి విశేష గౌరవం ఉందని అన్నారు. టెక్నాలజీ పెరుగుతున్నప్పటికీ, వైద్య రంగంలో అభివృద్ధి శాస్త్రీయ పురోగతికి ప్రధాన ప్రమాణమని తెలిపారు. శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం ఇవన్నీ సమానంగా ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం ఒంటరితనం పెద్ద సమస్యగా మారిందని, సామాజిక సంబంధాలు పెంపొందించు కోవడం ద్వారా దీనిని తగ్గించవచ్చని సూచించారు.నిత్యం నడక, వ్యాయామం, ప్రకృతిలో సమయం గడపడం చాలా అవసరమని, శారీరక దృఢత్వం పెరిగితే మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుందని తెలిపారు. డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలను తగ్గించడానికి శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవడం కీలకమని, ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా పనులు చేసుకోవడం ద్వారా శారీరక చురుకుదనం పెంపొందించు కోవాలని సూచించారు.కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవాలంటే మనం ఆరోగ్యంగా ఉండాలని, రోజుకు కనీసం అరగంట నుండి గంట వరకు వ్యాయామం చేయాలని సూచించారు. ప్రతి రోజూ శ్వాస వ్యాయామాలు, ధ్యానం చేయడం ద్వారా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవచ్చని తెలిపారు. ఫోన్ వినియోగం ప్రస్తుతం చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఒక పెద్ద సమస్యగా మారిందని, మనుషులు ఫోన్లకు బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవసరమైనప్పుడు మాత్రమే ఫోన్ వినియోగించాలని, స్క్రీన్ టైమ్ తగ్గించుకోవాలని సూచించారు. అనవసర ఒత్తిడిని తగ్గించేందుకు అన్ని యాప్‌ల నోటిఫికేషన్లు ఆఫ్ చేసుకోవాలని, ముఖ్యమైన పనుల కోసం అవసరమైన సమాచారాన్ని స్వయంగా పొందవచ్చని తెలిపారు. నాణ్యమైన ఆహారాన్ని పరిమిత మోతాదులో తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఉపవాసం ఉండడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే మంచి సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు (MMR), శిశు మరణాలు (IMR)ను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.అదే విధంగా టిబి నిర్మూలనతో పాటు ఇతర ఆరోగ్య కార్యక్రమాల్లో కూడా ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం విశిష్ట సేవలు అందించిన డాక్టర్లను, ఆర్.ఎం.ఓ, జిఎంసీ సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఎంపీహెచ్ఎస్ (ఎఫ్)ఎంపిహెచ్ఈఓ, ఆశా కార్యకర్తలు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులకు ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) ప్రదానం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డిఎంహెచ్ఓ డా. చందూ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. వేణుమాధవ్, వైద్య అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వ్యవసాయ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ ఏవో డాక్టర్ ఎం.గోవర్ధన్



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. అగ్రోనమీ అసోసియేట్ డీన్ అయిన ఏవో డాక్టర్ ఎం.గోవర్ధన్ లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ సిటీ రేంజ్--2 యూనిట్‌కు పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ గతంలో ఏవో ఒక అధికారిక సహాయం చేసినందుకు అంటే వ్యవసాయ శాఖ ద్వారా ఫిర్యాదిదారుడి సంస్థకకు విత్తన లైసెన్స్ జారీ చేసినందుకు బహుమతిగా, విత్తన వ్యాపారంలో వ్యవసాయ శాఖ అధికారులు ఇకపై ఎలాంటి ఆటంకాలు సృష్టించకుండా చూసుకున్నందుకు అనుచిత ప్రయోజనంగా 25 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరించాడన్నారు. ఏవో సూచన మేరకు అతని స్వాధీనంలో ఉన్న రూ. లక్ష కలుషితమైన లంచాన్ని స్వాధీనం చేసుకున్నారు. రసాయన పరీక్షలో ఏవో ఎడమ చేతి వేళ్లు పాజిటివ్‌గా తేలాయన్నారు. ఈ విధంగా ఏవో అక్రమ ప్రయోజనం పొందడానికి తన విధిని అక్రమంగా, నిజాయితీ లేకుండా నిర్వర్తించారన్నారు. అందువల్ల ఏవోను అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కోసం నాంపల్లిలోని ఎస్పీఈ అండ్ ఏసీబీ కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు హాజరుపరచడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచడం జరిగిందన్నారు. ఏదైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలన్నారు. ఏసీబీ తెలంగాణను వాట్సప్ 9440446106లో సైతం ఫిర్యాదు చేయవచ్చునన్నారు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీ క్యూఆర్ కోడ్ ప్రదర్శించబడుతుందన్నారు. బాధితుడు, ఫిర్యాదుదారుడి పేరు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# ఆస్తి గాదాల వల్ల వ్యక్తి హత్య

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి వెంకట్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** భూమి, ఆస్తి పంపకాలు జరగలేదని మేనమామను చంపిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి మంగళవారం డిఎస్పి వెంకట్ రెడ్డి వెల్దండ పోలీసులతో కలిసి కల్వకుర్తి డిఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ కు చెందిన రుద్రాక్షల సాయిలుకు ముగ్గురు భార్యలు. రెండో భార్య కుమారుడైన రుద్రాక్షల మహేష్ ను మొదటి భార్య కుమారుడు కృష్ణయ్య, కూతురు వెంకటమ్మ, వెంకటమ్మ కుమారులు అన్వేష్, శివ, పవన్ కలిసి హత్యకు కుట్ర చేశారు. మేనమామను హత్య చేయాలని పగ పెంచుకున్న అల్లుళ్ళు తమకు అనుకూలంగా ఉండే టిప్పర్ డ్రైవర్ కు రెండు లక్షలకు సుపారి మాట్లాడుకుని మహేష్ రాకపోకలను గమనించి వెల్దండ శివారులో ఏప్రిల్ 3 తేదీన రాత్రి కారులో తన వ్యవసాయ పొలానికి వెళ్తున్న మహేష్ కారును టిప్పర్ వాహనంతో ఢీకొట్టడం వల్ల తీవ్ర గాయాలైన మహేష్ ను వరుసకు అల్లులైన అన్వేష్, శివ, పవన్ కలిసి బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారు. మహేష్ కుటుంబ సభ్యులకు టిప్పర్ వాహనంతో రోడ్డు ప్రమాదంలో మహేష్ చనిపోయినట్టు సృష్టించారు. ఈ ఘటనలో వెల్దండ పోలీసులు కేసు నమోదు చేసి విచారించడంతో తన అక్క కుమారులైన మనుపాటి అన్వేష్, మనుపాటి శివ, మనుపాటి పవన్ లు కలిసి హత్య చేసినట్టు వీరికి సహకరించిన రుద్రాక్ష కృష్ణయ్యను టిప్పర్ డ్రైవర్ బురాన్ ను అదుపులో తీసుకొని నిందితుల నుండి 6 సెల్ ఫోన్లు ఒకటి టిప్పర్ వాహనం, ఒక కారు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్టు కల్వకుర్తి డిఎస్పి సైరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ప్రజా ప్రభుత్వం

**పంటల కొనుగోలులో కాంగ్రెస్ వైఫల్యంపై బీఆర్ఎస్ ధ్వజం**

**ధాన్యం క్వింటాకు రూ. 600, మొక్కజొన్నకు రూ. 900 నష్టపోతున్న రైతులు**

**40% కోతలు పూర్తయినా తెరవని కొనుగోలు కేంద్రాలు**

**1000 ఎకరాలు సాగైన ప్రతి గ్రామంలో మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేయాలి**

**హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం - మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, లింగాల కమల్ రాజు.**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని పంటల కొనుగోలులో విఫలమై రైతులను నట్టేట ముంచుతోందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాలు బస్తాలు నిధులు సిద్ధంగా ఉండేవని కానీ నేడు మార్చి 15 నాటికే కేంద్రాలు తెరవాలని ఉన్నా ఏప్రిల్ వచ్చినా కొనుగోలు ప్రక్రియ మొక్కుబడిగా సాగుతోందని సండ్ర మండిపడ్డారు. వరికి మద్దతు ధర రూ. 2,389 ఉంటే కేంద్రాలు లేక రైతులు బయట రూ. 1,800 కే అమ్ముకుంటున్నారు. అంటే క్వింటాకు రూ. 600 నష్టం వాటిల్లుతోంది. మొక్కజొన్నకు రూ. 2,400 మద్దతు ధర ఉండగా రూ. 1,500 కే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల రైతు క్వింటాకు రూ. 900 నష్టపోతున్నాడు. స్థానిక ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లు సిండికేట్ అయ్యారని సత్తుపల్లి వంటి ప్రాంతాలకు నెల్లూరు నుండి ధాన్యం వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన రూ. 500 బోనస్ ఊసేలేదని ఇప్పటికే 40 శాతం ధాన్యం ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నాక ప్రభుత్వం ఎవరికి బోనస్ ఇస్తుందని ప్రశ్నించారు. రైతు భరోసా రైతు బీమాను ఈ ప్రభుత్వం ఎత్తేసిందని విమర్శించారు.మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధి పేరుతో రైతుల భూములు లాక్కుంటున్నారని, దీనిని అడ్డుకోవడానికి వెళ్తున్న మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని లింగాల కమల్ రాజు తీవ్రంగా ఖండించారు. చింతకాని మండలంలో ఒక గ్రామంలోనే 50 వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుంటే ప్రభుత్వం కేవలం 22 వేల బస్తాలు మాత్రమే సరఫరా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులు రోడ్లపై పంటను ఆరబెట్టుకుని వర్షానికి తడిసిపోతుంటే జిల్లా మంత్రులు ఎందుకు సమీక్ష చేయడం లేదని ప్రశ్నించారు. పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీని ఐదేళ్లలో ఎప్పుడో అమలు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. 1000 ఎకరాలకు పైగా సాగైన ప్రతి గ్రామంలో తక్షణమే మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అవసరమైన గన్నీ బ్యాగులు లారీలు సిబ్బందిని వెంటనే కేటాయించాలని మద్దతు ధరతో పాటు ప్రకటించిన రూ. 500 బోనస్‌ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతాంగంతో కలిసి అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య వాచేపల్లి లక్ష్మారెడ్డి కనగాల వెంకట్రావు ఉద్యమకారులు పగడాల నరేందర్ నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ముత్యాల వెంకటప్పారావు మంకెన్ రమేష్ బొడ్డు వెంకట రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు.




# పంతంగికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

**ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేత**

**చౌటుప్పల్, ఏప్రిల్ 07, క్రైమ్ మిర్రర్:** పంతంగి ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించాలని కోరుతూ నలగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు గ్రామ ఉపసర్పంచ్ సదానందం వార్డు సభ్యులతో కలిసి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి పంతంగి గ్రామానికి దిల్సుఖ్నగర్ నుండి 555 నెంబర్ గల బస్సు సర్వీసును కొనసాగించడం జరుగుతుందని,ఇట్టి బస్సు వలన గ్రామంలో ఉన్న ప్రజలు ఉపాధి ఉద్యోగరీత్యా హైదరాబాద్ తోపాటు వివిధ గ్రామాలకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు, రైతులకు, వ్యాపారస్తులకు ఉపయోగకరంగా ఉన్నదన్నారు. ఆకారణంగా ఈ బస్సును నిలిపివేయటం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రజల సౌకార్యార్థం బస్సును పునః ప్రారంభించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సదానందం,వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి, గుండెపురం ప్రతిభ, నరేష్,గాడిదల శ్వేత, ప్రవీణ్,బండ శేఖర్, బొమ్మని రాజశేఖర్, బాతరాజు వెంకటేష్ పాల్గొన్నారు.

# గవర్నర్ ను కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సభ్యులు ఆనంద్ భారతి లు మంగళవారం తెలంగాణ లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆహార భద్రత, ప్రజలకు నాణ్యమైన ఆహార సరఫరా, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అమలు వంటి కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సరైన సమయంలో ధాన్యం ఇతర అవసరమైన వస్తువులు అందేలా తీసుకుంటున్న చర్యలను చైర్మన్.. గవర్నర్‌కు వివరించారు. అలాగే, రేషన్ దుకాణాల నిర్వహణలో పారదర్శకత, అవినీతి నివారణ, డిజిటల్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చే అంశాలపై కూడా చర్చించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కమిషన్ చేపడుతున్న చర్యలను సభ్యులు వివరించారు. రాష్ట్రంలో ఆహార భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని గవర్నర్ సూచించినట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలనే దిశగా అధికారులు కృషి చేయాలని సూచిస్తూ, కమిషన్ చేస్తున్న సేవలను గవర్నర్ అభినందించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.